# నిశానీలు

నెలాఖరు రోజులు. ఆదివారం జేబులో ఏం చెప్పుకో దగ్గ డబ్బులేదు. ఒక చెల్లనిపావలా, రెండుఅణాలు, నాలుగు కన్నం కానులు. రోజంతా మనుష్యులను వేపుకొని తింటున్న ఎండలో కాకులకన్నా నల్లగా మాడిమాడి తిరిగి తిరిగి ఇల్లు చేరుకొన్నాను. ఎక్కడా డబ్బుపుట్టలేదు. రెండు మూడు రోజులు పోతేనేగాని జీతం అందదు. విసిగిపోయి గదికొచ్చి టిక్కెట్లు తీసుకొని హోటలుకి వెళ్ళేసరికి మూసేసివుంది. నిరుత్సాహంతో తిరిగివచ్చాను. ఆలోచించుకుంటూనడుస్తూ గదినిదాటి చాలాదూరం వెళ్ళిపోయేను. కాళ్లు వాటి మానాన అవి నడుస్తున్నాయి; తెగ ఆలోచిస్తున్నాను. రేపు ఆఫీసులో అతణ్ణి అడుగుతాను; ఇచ్చాడా సరేసరి, లేదా ఏం చెయ్యను? అబ్బే, జీతం అందుకోగానే ఇచ్చేసూ! అని అంటాను. ఇస్తాడు పాపం! ఆవిడ చాలామంచిది. ఇవాళ కాఫీ ఇచ్చింది, ఆయన యింట్లోలేకపోయినా. యింతో అంతో చదువుకుంది కదూ! ఛా, ఏమిటో వెధవ మనస్సు...

చాలు, దారుల్లోకి వచ్చేసరికి ఆలోచనలు వాటితో పాటు నడకా ఆగిపోయి అరే గదిదాటిపోయేమే అనుకొని వెనుకతిరిగి గది చేరుకొన్నా. వీధిచివర మిఠాయికొట్టు తెరచివుంది; అయినా జేబులో ఏం డబ్బులేదు. రేపొద్దున్న కాఫీకి చాలీ చాలని ఆస్తి. అర్ధరాత్రి చంద్రోదయమైంది. చంద్రకాంతి దొంగలా మేడలమీద కొంగ చాకుతున్నది. నిద్దర పట్టలేదు; కడుపులో పేగు లరుస్తున్నాయి. పిట్టగోడదగ్గర

కొచ్చి మేడమీంచి నగరంవంక చూశాను; గాలైనా కదల లేదు. ప్రశాంతంగా నగరం నిద్రపోతున్నది. ఎదుటిమేడ మెడలో రక్షరేకులా సైనుబోర్డు వేలాడుతున్నది. వాళ్ళపడ గ్గదిలో దీపం కునకడం, ఒకవ్యక్తి వెచ్చగా శ్వాసించడం చూసేనో, వూహించుకొన్నానో...తల విరగబోసుకున్న చెట్లకి యిరులే కురులు...దృశ్యాన్ని చూడలేక వచ్చి పడు కున్నా.

చలికి చీకటి ఘనీభవించి పొగతెరలాగ నాచుట్టూ ఆవరించింది. పడుకొన్న నాకు నాబుర్ర ఒక్కటేతప్పమరే యితర ప్రపంచం వున్నట్టే తోచలేదు, చివరికి తతిమ్మా నా శరీరంసైతం. ఇంతలోకే సన్నని గొంతుకలు మాట్లాడు కోడం వినిపించింది. గది మెల్లిగా గొంతు సవరించుకొని జోళ్ళని అడిగింది ఏం తమ్ముడూ, యివాళ మూలుగు తున్నావు. ఏం చెప్పేది, నిన్నుతొడుక్కొని వెళ్ళేదా దార్లో, నా పటకా వూడొచ్చింది. మా బాధగావుంది అన్నాయి జోళ్లు.

అప్పుడు నాకేం సందేహం వెయ్యలేదు. జోళ్ళు రెండుకదా! అందులో ఏది మాట్లాడిపట్లూ అని. బహుశా రెండూ సమిష్టిగా కథనంచేసివుండాయి. ఆ సమయంలో నాకు కుతూహలం ఆశ్చర్యంతప్ప మరేం లేవు. ఇంతలోనే గది అడిగింది. అయితే యివాళ కథ చెప్పలేవన్నమాట! చెప్పలేకేం, పొద్దుట యిక్కణ్ణుంచి వెళ్లేం. ఎక్కేట్రాము లెక్కేను, దిగేట్రాములు దిగేను; తిరిగినవీధులే తిరిగాడు.

మాట్లాడినవాళ్ళతో మాట్లాడేడు. చివరకి ఒంటిగంటకిఎవరో స్నేహితుడు కలసి భోంచేసేడు. అతిగాణ్ణి ఎంచేశో వదిలేసి మళ్ళా ప్రొద్దున్న తిరిగినవీధులే తిరిగేడు. అబ్బ! ఎన్నిరోడ్లు తొక్కేడని. చివరకి ఒక యింటికి చేరుకున్నాడు; గుమ్మం ముందు నన్ను వదిలేసి లోపలికి వెళ్లేడు; లోపల ఏం జరిగిందో నాకు తెలీదు. ఒక అరగంటపోయాక చిరాగ్గావచ్చి నన్ను తోడుక్కుని వీధినిపడ్డాడు. ఆఖరికి బీచికేవచ్చి అక్కడ నైతం యిసుకలో తెగ నడిచేడు అబ్బా! అసలే నావంట్లో బాగులేదు. ఇసకలో నడక, జోళ్ళు దగ్గుతున్నాయి' ట్రాములో గంట కనూ్నఃనూ్నమంటూ. గది మళ్ళా అడిగింది. గదికంతం మలుపుతిరిగే ట్రాంకేచు. ఆ, యింకా, అయితే యజమాని యివాళ ఖుషీగా లేడన్నమాట. అదే చూశాను కదూ! అప్పుడప్పుడు యిలాగే ఉంటూఉంటాడు. అదీ నెలకోసారే జోళ్ళన్నాయి. అవును కిందటినెలకూడా యిలాగే ఆవేళసంగతి చెప్పానుకదూ? యివాళ చాలా నిరుత్సాహంగా ఉన్నాడు గది ఆ, మర్చిపోయాను, చూడూ, ఆవేళ రాత్రి ఆయింట్లోకథ వాచీచెస్తానందికదూ! ఏదీ వాచీ! మాట్లాడకుండా కూర్చున్నావు చెప్పు, వేగంచెప్పు. మళ్ళా ఆలస్యం అయితే యజమాని లేస్తాడు; అతడికి కోడికునుకు. రిస్టువాచీ యిలా చెప్పడం మొదలెట్టింది; గదన్నా, ఏం జరిగిందంటే యివాళలాగే తిరిగేడు. ఎక్కడో నాలుగు రూపాయలు సంపాదించేడు. సాయంత్రం సినిమాకి బయల్దేరేడు. మూడుదగ్గ సినిమా అట. అంతకు మూడురోజులనుంచీయత్న పడుతున్నాడు. వాటి తస్సాదియ్యా మంచిసినిమాలు నెలా

ఖరీకే వస్తాయిగాబోలు! వెళ్ళి సినిమా చూశాడు. ఏమీ ఆనందించవట్టే ఉంది. సినిమాని హర్షించేందుకు సంపద, స్నేహితులు పక్కనుండాలి. ఆడస్నేహితులైతే మరీమంచిది. తిరిగి వస్తూవుంటే ఘురింటిలోకి వెళ్ళేడు. ఆయనా అమ్మాయీ మాట్లాడుకొంటున్నారు యజమానిని చూస్తూ మాశాగా సినిమాకి తీసుకోని వెళ్ళేరుకదూ! అన్నది ఆ పిల్ల. అందుకే క్షమాపణ చెప్పుకొందికే వచ్చానన్నాడు. నే నిప్పుడు అక్కణ్ణించే వస్తున్నానంది. ఇతగాడు నాలిక కరుచు కున్నాడు యిక్కణ్ణించి వస్తూ భోజనానికి వెళ్ళి బజార్లోకి వెళ్ళేడు. దుకాణాల్లో సామాన్లు తమల్నితామే అమ్ముకొంటు న్నాయి. ధరల చీట్లు వాటికి అంటించ బడ్డాయి. బేరమాడే సిసలుధగలు కాబట్టి తిరిగివచ్చేసేడు– ఇదీ కథ. వాచీ టక్ టక్ కథని వాగింది. గది ఒక ప్రశ్న వేసింది– మన యజ మానికి పెళ్ళయిందా? వాచీ సమాధానం చెప్పింది–ఆ! నేను పెళ్ళినాటి మామగారి కానుకని. జోళ్ళు యీసారి యిలా అన్నాయి. మన యజమాని నడవడి బాగులేదు సుమా. వాచీ నన్ను సమర్థించింది ఏముంది, వయస్సు అలాంటిది. రొమాన్సులూ, సువాయువులూ వీస్తున్నాయా. పెళ్ళంటే చిన్నప్పుడే అయిందిగానీ పెళ్ళానికి ప్రేయసికీ తేడా లేదూ. పెళ్ళాం పుట్టుమచ్చ, ప్రేయసి పచ్చబొట్టు విధిలేక వుద్యో గం చేస్తున్నాడు గానీ వుద్యోగంచేసే వయస్సా ఇది?

రాగాపోగా యజమాని సంసారం ఎలాగుంది? అని జోళ్లో గదో ప్రశ్నవేయగా వాచీ యిలా చెప్పింది : అదే

అడక్కు- పెళ్లాం మిఠాయికిళ్ళీ, మొగుడు లవంగం. ఎక్కడా పోలిక కుదరదు. అయినా సంసారం నోరుపండి ఆడపిల్ల సంతానం. ఒకనిట్టూర్పు -యింతసేపూ నన్ను వెనకేసుకొచ్చిన వాచీ నన్ను యిలా తిట్టిపోసింది- ఆడపిల్ల అంటే యజమాని ఏమిటనుకొంటున్నాడో, ఈ పిల్ల పెద్దదై పెళ్ళవనీ, ఇవాళ మామగారిని కాల్చుకుతినడం అనుభవానికి వస్తుంది. ఆడపిల్ల పుట్టిందగ్గరనుంచీ ఖర్చులేఃదా! మొగవాడికైతే రెండు లాల్చీలు, రెండు లాగులు అయితే చాలు. ఆడపిల్లకు అబ్బో! ఎన్ని ఖర్చులు? వేలకొద్దీ కట్నాలు, పెళ్ళయేక అత్తారింటికి వెళ్ళిపోయేకకూడా పండగలకి పిలవడాలు, చాల సారె ఖర్చులు, మనవల ముద్దు ముచ్చట్లు. ఆడపిల్లలవలన కూలిన యిళ్ళెన్ని లేవు.

జోళ్లు వాచీని తమ్ముడూ, యజమానిని నిందిస్తున్నావని హెచ్చరించింది. గది పూరుకుంది. వాచీ మామగారి కానుక; వాళ్ళపక్షం మాట్లాడుతుంది అని జోళ్ళ సందేహం. వాచీ అబద్ధమాడదు. కాలంలో జరిగేవాటినీ, వాటిని అనుసరించుకొని వచ్చే మార్పులనీ చెప్పడమే దాని పని. అయితే యివన్నీ అది పక్షపాతం కోసంగా చెప్తుంది. గదిలోకి ఎవరో వచ్చినట్లయింది. అది ఎవరు వారంది. ఆ మనుష్యులు బెంగాల్లో ఆకలికి చచ్చున్నవాళ్లు. బక్కపేగులతో ఏడ్చేరు కీచురాళ్ళలాగ, దోమల సంగీతంలాగ వాళ్ళ ఏడుపు ధ్వనిస్తున్నాది. ఆ తరవాత తెలిసింది; రోజూ

యిలాగేనట. నేను తెచ్చిచదివే పేపర్లలోని వార్తల వెనకాతలి మనుష్యులంతా నాందిలోకి వచ్చి ఈ ముగ్గురితో మాట్లాడి పోతూవుంటారట. నా వస్తువులు అన్నివిధాలా మానవులకి తీసిపోవు. ఒక్క వుత్పత్తిశక్తితప్ప అన్ని వాటికీ వున్నాయి. అయినా అవి మానవాతీతాలు. వాటికి కాక నా రహస్యాలు ఎవరికి తెలుసు? ఎవరికి కావాలి?

కథా నిలయం
శ్రీకాకుళం